**రిపోర్టర్లు కావలెను**

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com
M : akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష డైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనుగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ డాక్టర్ జెమ్మిరెడ్డి సెల్ : 9059188532




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | మంగళవారం 08 -07-2025 | సంపుటి ; 01 సంచిక :209 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

# బిజీ బిజీ

### అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం

- అత్యాధునిక ఏ.ఐ, వి.ఎఫ్.ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు అజయ్ ఆసక్తి
- హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం
- తెలంగాణలో యువతకు ఉపాధి

తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ తో ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై చర్చించారు. అత్యాధునిక ఏ.ఐ, వి.ఎఫ్.ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు అజయ్ ఆసక్తి చూపారు. కపిల్ దేవ్ తో కలిసి హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం చర్చించారు. ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు.

మిగతాది 2 పే...

## కొత్త రేషన్ కార్డులపై అప్‌డేట్

### మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..

- పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేట
- ఈ నెల 14 నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపించారు
- ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలందరికీ ఇళ్లు ఎవరూ నిరుత్సాహ పడవద్దని భరోసా



**తెలంగాణ, ఆకాంక్ష :**
పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 14 నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్

మిగతాది 2 పే...

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

- మైనార్టీలకు అధిక ప్రయోజనాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు
- మేం బందీలుగా బతుకుతున్నామంటూ తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారని మంత్రికి గుర్తుచేసిన ఎంపీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు

**తెలంగాణ, ఆకాంక్ష :**
దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే

మిగతాది 2 పే...



## తెలంగాణ గ్రూప్-1 అంశం..ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా

- తెలంగాణ గ్రూప్-1 కేసులో వాదనలు పూర్తి
- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పిటిషన్లు
- మెయిన్స్ పత్రాలు మళ్లీ దిద్దాలని పిటిషనర్ల అభ్యర్థన
- లేదంటే పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్
- నియామకాలపై స్టే ఎత్తివేయాలని ఎంపికైన అభ్యర్థుల వాదన

మిగతాది 2 పే...

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియలో నెలకొన్న వివాదంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. పరీక్షల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన



## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ
- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.



### నా కుమారుడి స్థాయి కంటే

## కేటీఆర్‌ది తక్కువ స్థాయి

- కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం
- తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి
- కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్

**తెలంగాణ, ఆకాంక్ష :**
కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి

మిగతాది 2 పే...



## తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు

- తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు
- డోర్నకల్-గద్వాల, డోర్నకల్-మిర్యాలగూడ మార్గంలో
- తుది దశకు డీపీఆర్‌లు

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణ రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు భారతీయ రైల్వే వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా డోర్నకల్ - గద్వాల, డోర్నకల్ - మిర్యాలగూడ మధ్య కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఆగస్టు నెలాఖరుకు డీపీఆర్‌లు రైల్వే బోర్డుకు చేరే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు.

మిగతాది 2 పే...



## తెలంగాణ గ్రూప్-1 అంశం.. ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా

పలు పిటిషన్లపై సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో గ్రూప్-1 అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తమ జవాబు పత్రాలను రీ-వాల్యుయేషన్ చేయాలని వారు పిటిషన్‌లో కోరారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, గ్రూప్-1 పరీక్షలను పూర్తిగా రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ నియామకాలపై జస్టిస్ రాజేశ్వరరావు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు కూడా పిటిషన్లు దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన ధర్మాసనం, తదుపరి తీర్పును వెల్లడించేంత వరకు రిజర్వ్‌లో ఉంచింది.

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఉన్నత విద్యలో ముస్లింల సంఖ్య గణనీయంగా పడిపోయిందని తెలిపారు. భారతీయ ముస్లింల పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధ్వాన్న స్థితిలో ఉన్నారని, తరతరాల అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మెజారిటీ వర్గాల కన్నా ఎక్కువ ఏమీ కోరడం లేదని, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్.. టర్కీ సంస్థకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

- విమానాశ్రయాల్లో సేవలందిస్తున్న టర్కీ సంస్థ సెలెబికి చుక్కెదురు
- సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దును సవాల్ చేసిన పిటిషన్ కొట్టివేత
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు
- దేశ భద్రత కారణాలతోనే ఈ చర్యలని స్పష్టం చేసిన కేంద్రం
- ఆపరేషన్ సిందూర్ వేళ పాక్‌కు టర్కీ మద్దతు ఇచ్చిన నేపథ్యం




**ఆకాంక్ష :** దేశంలోని విమానాశ్రయాల్లో సేవలు అందిస్తున్న టర్కీ సంస్థ 'సెలెబి'కి ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమ సంస్థకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) రద్దు చేసిన సెక్యూరిటీ క్లియరెన్స్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సెలెబి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. జాతీయ భద్రతకు సంబంధించిన విషయంలో ప్రభుత్వ నిర్ణయమే సరైనదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. కేవలం దేశ భద్రతను దృష్టిలో ఉంచుకొనే సెలెబి సంస్థ క్లియరెన్స్‌ను రద్దు చేసినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అంతకుముందు, తమకు ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా బీసీఏఎస్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకుందని సెలెబి తరఫు న్యాయవాది వాదించారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 3,800 మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, భారత విమానయాన రంగంలో పెట్టుబడులపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ డ్రోన్లు, క్షిపణులను అందించి మద్దతుగా నిలిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌లో 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం జోరందుకున్న క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం భద్రతాపరమైన చర్యలు తీసుకుంది. దేశంలోని పలు ట్రావెల్ ఏజెన్సీలు, పలు యూనివర్సిటీలు కూడా టర్కీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!



**ఆకాంక్ష :** తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# కొత్త రేషన్ కార్డులపై అప్‌డేట్

కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలందరికీ ఇళ్లు అందిస్తామని, ఎవరూ నిరుత్సాహ పడవద్దని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతూ.. రేషన్ కార్డుల పంపిణీ విషయంలో కీలక ప్రకటన చేసింది. ఈ నెల 14వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని పనులు 18 నెలల తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో చేసి చూపుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఒక్కో హామీని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తుంటే.. ప్రతిపక్షాలు ఆరు గ్యారెంటీలపై అనవసరంగా విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఉపఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చిందని.. మిగిలిన చోట్ల ఒక్క కార్డు కూడా జారీ చేయలేదని తీవ్రంగా విమర్శించారు. అయితే.. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, పేదలందరికీ సన్నబియ్యం అందిస్తోందని.. ఇది ప్రజల దీవెనలతోనే సాధ్యమైందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలు మర్చిపోవద్దని, రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా తమ ప్రభుత్వానికే ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ స్వలాభం కోసం తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తూ.. పక్క రాష్ట్రంతో కుమ్మక్కైంది బీఆర్ఎస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆరేనని విమర్శించారు. కేవలం కమిషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తీసుకువచ్చారని.. వారి వేసిన పునాదే ఈనాటి బనకచర్ల ప్రాజెక్టు సమస్యలకు కారణమని పేర్కొన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నంతవరకు ఒక్క చుక్క నీటి బొట్టును కూడా, తెలంగాణ రాష్ట్ర హక్కులను వదులుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉన్నాయని.. తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేశామని.. మరో మూడు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లు రాని వారు ఎవరూ నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# నా కుమారుడి స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి

బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు. కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం (%వీ×వీ%) తో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓవైసీకి చెందిన కళాశాల జోలికి వెళ్లబోమని ట్వీట్ చేయడంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ అధికారి నిర్ణయం సొంతమా లేక ప్రభుత్వ నిర్ణయమా..? కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలి' అని ఆయన డిమాండ్ చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని అనేక మంది పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేసినప్పుడు గుర్తురాని మానవత్వం, ఇప్పుడు ఓవైసీకి చెందిన కళాశాల విషయంలో ఎందుకు గుర్తుకు వచ్చిందంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ నీతికి నిదర్శనమని బండి సంజయ్ పరోక్షంగా ఆరోపించారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ.. మరొక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ పాలనా తీరును ప్రశ్నిస్తోందని ఆయన అన్నారు. ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పేదల ఇళ్లను కూల్చివేసేటప్పుడు మానవతా దృక్పథం చూపని ప్రభుత్వం, ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వారి విషయంలో మాత్రం ఎందుకు సున్నితంగా వ్యవహరిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఈ రకమైన రాజకీయాలు సమాజంలో అసమానతలకు దారితీస్తాయని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలు ఈ ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన గుణపాఠం చెబుతారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ ఎప్పుడూ ప్రజా సమస్యల పక్షాన నిలబడుతుందని, ఎలాంటి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని ఆయన స్పష్టం చేశారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ

**తెలంగాణ, ఆకాంక్ష :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి నూతన అవకాశాలను కల్పిస్తోంది. కేంద్ర మంత్రులతో వరుస భేటీలు ముగిసిన అనంతరం.. ఆయన తమ నివాసంలో పలువురు సినీ, క్రీడా రంగ ప్రముఖులతో చర్చలు జరిపారు. ఈ సమావేశాలు తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, వినూత్న ప్రాజెక్టులకు మార్గం సుగమం చేసే దిశగా సాగాయి. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ , భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌లతో జరిగిన చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన భేటీలో బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై తనకున్న ఆసక్తిని వెలిబుచ్చారు. ఈ ఫిల్మ్ సిటీలో అత్యాధునిక AI-ఆధారిత విజువల్ ఎఫెక్ట్స్ (VFX) , స్మార్ట్ స్టూడియోలు స్థాపించే అంశంపై విస్తృతంగా చర్చించారు. దీంతో పాటు.. ఒక సమగ్రమైన ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా ఆయన సమర్పించినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే, అది తెలంగాణలోని సినీ పరిశ్రమకు ఒక నూతన శకాన్ని ఆరంభిస్తుంది. స్థానిక కళాకారులకు, సాంకేతిక నిపుణులకు విస్తృత అవకాశాలు లభించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయి నిర్మాణాలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశం ఉంది. AI, VFX సాంకేతికతల జోడింపుతో.. తెలుగు సినిమా ప్రపంచ పటంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకునే వీలు కలుగుతుంది. ఇదిసినిమా రంగానికే కాకుండా, అనుబంధ పరిశ్రమలకు కూడా భారీ ప్రోత్సాహాన్ని అందిస్తుంది. మరోవైపు.. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ముఖ్యమంత్రిని కలిసి హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రణాళికలపై చర్చించారు. క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి, యువ క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణను అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఎంతగానో దోహదపడుతుందని ఇరువురు అభిప్రాయపడ్డారు. కపిల్ దేవ్ వంటి క్రీడా దిగ్గజం భాగస్వామ్యం తెలంగాణలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి, భవిష్యత్ ఒలింపియన్లను, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కీలకం అవుతుంది. ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా క్రీడా సైన్స్, ఫిట్‌నెస్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో ఉన్నత విద్యను అందించే అవకాశం లభిస్తుంది. ఈ భేటీలు తెలంగాణలో పెట్టుబడుల వాతావరణాన్ని, అభివృద్ధి అవకాశాలను మరింత బలోపేతం చేస్తాయని అధికార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. సినిమా, క్రీడా రంగాల్లో రాష్ట్రానికి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావడమే కాకుండా, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. ఈ కీలక చర్చల ఫలితాలు, వాటి కార్యాచరణ ప్రణాళికలు త్వరలోనే వెల్లడికానున్నాయి. తెలంగాణ భవిష్యత్తుకు ఈ పరిణామాలు ఎంతగా దోహదపడతాయో చూడాలి.

# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు

డోర్నకల్ - గద్వాల కొత్త రైల్వే లైన్ దక్షిణ తెలంగాణ ప్రాంతంలో కీలకమైనదిగా భావిస్తున్నారు. ఈ కొత్త రైల్వే మార్గం సుమారు 296 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. నిర్మాణానికి సుమారు రూ. 5,330 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. హైదరాబాద్ - విజయవాడ రైల్వే లైన్‌లోని డోర్నకల్‌ను, హైదరాబాద్ - బెంగళూరు రైల్వే మార్గంలోని గద్వాలతో కలుపుతుంది. ఇది కేవలం రెండు కీలక మార్గాలను అనుసంధానించడమే కాకుండా, ఇప్పటివరకు రైల్వే వసతి లేని అనేక ముఖ్యమైన పట్టణాలకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలను కలుపుతుంది. కూసుమంచి, పాలేరు, మోతె, సూర్యాపేట, భీమారం, తిప్పర్తి, నల్గొండ, కనగల్, చండూరు, నాంపల్లి, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి, బూత్‌పూర్ వంటి ప్రధాన ప్రాంతాల మీదుగా సాగనుంది. ఈ మార్గం కోసం ఫైనల్ లొకేషన్ సర్వే (%ఖీూ%) మంజూరై, సర్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రాజెక్టు ప్రస్తుతం డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (%ణూ=%) దశలో ఉంది. ఈ మార్గం కోసం టోకెన్ కింద రూ. 7.40 కోట్లు కూడా విడుదల చేశారు. తుది సర్వే పూర్తయ్యాక వ్యయంపై మరింత స్పష్టత వస్తుంది. డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ కూడా తెలంగాణలోని పలు ప్రాంతాలకు రైల్వే అనుసంధానాన్ని పెంచనుంది. ఈ రైల్వే లైన్ సుమారు 97 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ లైన్ నిర్మాణానికి సుమారు రూ. 2,160 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. డోర్నకల్ - గద్వాల, కరీంనగర్ - హసన్‌పర్తి లైన్లతో కలిపి మొత్తం మూడు ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ. 7,840.37 కోట్లుగా నిర్ణయించారు. డోర్నకల్ జంక్షన్ నుంచి కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మీదుగా మిర్యాలగూడ వరకు ఈ మార్గం ఉంటుంది. ఇది గుంటూరు-బీబీనగర్ లైన్‌కు అనుసంధానించబడుతుంది. దీనివల్ల ఆయా ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అంచనా. ఈ రెండు కొత్త రైల్వే లైన్లు తెలంగాణలోని రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా పెంచనున్నాయి. మారుమూల ప్రాంతాలకు రైలు సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి. అలాగే, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు కూడా ఇవి ఊతమిచ్చి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి. అంతే కాకుండా మహబూబ్ నగర్ వంటి ప్రాంతాల నుంచి భద్రాచలం చేరుకోవటానికి ట్రైన్ మార్గం ఈజీ కానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళ్తుండగా.. డోర్నకల్-గద్వాల లైన్‌తో భద్రాచలం వెళ్లేందుకు మార్గం సుగమం కానుంది.

# క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు

**వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నా అపోహలు ■ నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటు**

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఏది నిజం.. క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటును, మరికొంత సౌకర్యాన్నిస్తాయి. అయితే వీటిపై నెలకొన్న కొన్ని అపోహలు.. వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఫలితంగా అవి వారి ఆర్థిక సామర్థ్యాన్నీ దెబ్బతీస్తున్నాయి. నిజానికి డిజిటల్ ఫైనాన్స్ నానాటికీ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రెడిట్ కార్డులపై పేరుకుపోయిన అపోహలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరి నిపుణులు ఏం చెప్తున్నారు?

## ఏది నిజం.. క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు

నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటును, మరికొంత సౌకర్యాన్నిస్తాయి. అయితే వీటిపై నెలకొన్న కొన్ని అపోహలు.. వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఫలితంగా అవి వారి ఆర్థిక సామర్థ్యాన్నీ దెబ్బతీస్తున్నాయి. నిజానికి డిజిటల్ ఫైనాన్స్ నానాటికీ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రెడిట్ కార్డులపై పేరుకుపోయిన అపోహలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరి నిపుణులు ఏం చెప్తున్నారు? మినిమం పేమెంట్స్‌పై క్రెడిట్ కార్డుపైనున్న బకాయిని పూర్తిగా చెల్లించకుండా మినిమం పేమెంట్స్ లేదా



దానిపై వడ్డీలు చెల్లిస్తూపోతే క్రెడిట్ స్కోర్ పెరుగుతుందని చాలామంది అనుకుంటున్నారు. కానీ ఇది అపోహే. ప్రతి నెలా మీ బకాయిలను పూర్తిగా చెల్లించడమే మంచిది. అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటుంది. కాబట్టి నెలనెలా మీ పూర్తిస్థాయి బకాయి వాయిదాలను చెల్లిస్తూ వడ్డీ చార్జీలకు దూరంగా ఉండండి. దీనివల్ల రుణదాత (బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు)లకు మీ ఆర్థిక క్రమశిక్షణ నచ్చుతుంది. అది అంతిమంగా మీ క్రెడిట్ స్కోర్ పురోగతికి దోహదపడగలదు. పాత కార్డులపై వాడని పాత క్రెడిట్ కార్డులను క్లోజ్ చేసుకోవాలన్నది మంచి ఆలోచనే. అయితే అది మీ క్రెడిట్ స్కోర్‌ని దెబ్బతీసే అవకాశమున్నది. ఎందుకంటే పాత కార్డులను తీసేస్తే మీకు అందుబాటులో ఉండే మొత్తం రుణ పరిమితి తగ్గిపోతుంది. కాబట్టి మీ పాత కార్డులనూ ఉంచుకోండి. ప్రధానంగా వార్షిక చార్జీలు లేకపోతే అస్సలు వాటిని వదులుకోవద్దు.

## ఒక్కటే కార్డు..

అసలు ఒక్క క్రెడిట్ కార్డూ లేకపోవడం కంటే ఒకటైనా ఉండటం ఉత్తమం. అయితే ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉండటం వల్ల మీ రుణ పరపతికి అవి అద్దం పడుతాయి. రివార్డు పాయింట్లు పెరిగి మీ క్రెడిట్ స్కోర్, అందుబాటులో ఉండే రుణ లభ్యత కూడా పెరుగుతుంది. కనుక రోజువారీ అవసరాలకు, ప్రయాణాలు లేదా రివార్డులకు, తక్కువ అధిక రుణాల కోసం ఇలా వేర్వేరు అవసరాలకు 2-3 క్రెడిట్ కార్డులను మెయింటేన్ చేయండి.

## రుణ భారం

క్రెడిట్ కార్డులను దుర్వినియోగం చేస్తేనే రుణ భారం పెరుగుతుంది. నిజానికి సరిగ్గా వాడితే ఇవి శక్తివంతమైన ఆర్థిక సాధనాలే. వడ్డీరహిత రుణాలు, రివార్డులు తదితర ప్రయోజనాలను పొందవచ్చు.

## కొత్త కార్డులు

క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది అన్నది కూడా పూర్తిగా నిజం కాదు. అయితే అతిగా క్రెడిట్ కార్డుల కోసం ఆరా తీయడం, దరఖాస్తులు చేసుకోవడం మాత్రం ఇబ్బందికరమే. కానీ ఏటా ఒకటి లేదా రెండు విచారణలు క్రెడిట్ కార్డుల కోసం చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌కు దీర్ఘకాలంలో వచ్చే ప్రమాదమేమీ లేదు. పైగా కొత్త కార్డుతో క్రెడిట్ స్కోర్ పెరిగేందుకే ఎక్కువగా అవకాశాలున్నాయి.

## డెబిట్ కార్డులే ఉత్తమం?

క్రెడిట్ కార్డుల కంటే డెబిట్ కార్డులే ఉత్తమమన్న అభిప్రాయం చాలామందిలో ఉన్నది. అయితే మీ ఖాతాలో నగదు నిల్వలున్నప్పుడే డెబిట్ కార్డులకు విలువ. కానీ క్రెడిట్ కార్డులతో చేతిలో నగదు లేకున్నా.. కనీస అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉంటుంది. షాపింగ్‌లు, ఇతర కొనుగోళ్లలో నగదు రాయితీలు, ప్రోత్సాహకాలనూ పొందవచ్చు. అయితే మితిమీరిన ఖర్చులు చేస్తే మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయం. కాబట్టి వివేకంతో వ్యవహరించాలి

# ప్రపంచవ్యాప్తంగా వేడెక్కుతున్నవాతావరణం

**ఇది కేవలం వాతావరణ సంక్షోభం మాత్రమే కాకుండా మానవ ఆహార సంక్షోభానికి దారి తీస్తుంది**



- **గ్లోబల్ వార్మింగ్‌తో ప్రపంచం ఓ పూట భోజనం మానేయాల్సిందే..!**
- **తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు..!**

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : ప్రపంచవ్యాప్తంగా వాతావరణం వేడెక్కుతున్నది. ఇది కేవలం వాతావరణ సంక్షోభం మాత్రమే కాకుండా మానవ ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని తాజా అధ్యయనం హెచ్చరికలు చేస్తున్నది. ప్రపంచ ఉష్ణోగ్రతలు ఒక్క డిగ్రీ సెల్సియస్ పెరిగినా.. ఒక్కో వ్యక్తికి ప్రతిరోజూ లభించే ఆహారంలో సగటున 120 క్యాలరీలు తగ్గిపోతాయట. ఇది మన రోజువారీ ఆహార వినియోగంలో సుమారు 4.4శాతం తక్కువ. ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్ 'నేచర్'లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం.. శతాబ్దం చివరినాటికి ప్రధాన పంటల నుంచి వచ్చే క్యాలరీల పరంగా 24 శాతం వరకు తగ్గిపోవచ్చని హెచ్చరిస్తున్నది. ఇది ఇప్పటికే ఆకలితో బాధపడుతున్న కోట్లాది మంది ప్రజల పరిస్థితిని మరింత దయనీయంగా మార్చనున్నదని నివేదిక ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతి ఒక్కరికీ హెచ్చరికే..స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీతో సహా ప్రపంచంలోనే ప్రఖ్యాత సంస్థలుకలిసి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. అధ్యయనం ప్రధాన పరిశోధకుడు ప్రొఫెసర్ సోలమన్ హ్సియాంగ్ మాట్లాడుతూ.. 'ఉష్ణోగ్రత మూడు డిగ్రీలు పెరిగితే.. ప్రపంచం మొత్తం ఉదయం భోజనం మానేసినట్టే అవుతుంది' అన్నారు. ఈ ప్రభావం అత్యధికంగా తక్కువ ఆదాయ గల దేశాలపై ఉండనుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికే ఉన్న పోషకాహార లోపం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు. ఈ ప్రభావం అత్యధికంగా పేదలపై ఉంటుందని.. ఇప్పటికే 80కోట్ల మంది పోషకాహారం లోపంతో బాధపడుతుండగా.. వారి పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అధ్యయనం కేవలం శాస్త్రవేత్తలు, పాలసీ మేకర్లకే కాకుండా ప్రతిరోజూ రెండుపూటలా భోజనం చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ హెచ్చరికలాంటిదన్నారు.

## వాతావరణ మార్పులతో..

ప్రసుతం మొక్కజొన్న, సోయాబిన్ ఉత్పత్తికి కేంద్రంగా ఉన్న అమెరికా మిడ్‌వెస్ట్ భవిష్యత్‌లో అత్యంత ప్రభావితమైన ప్రాంతాల్లో ఒకటిగా ఉండనుందని అధ్యయనం పేర్కొంది. వాతావరణ మార్పు ఉష్ణోగ్రతలో తీవ్ర పెరుగుదల, వర్షపాత నమూనాలలో అస్థిరత, వేడిగాలుల ఫ్రీక్వెన్సీ పెరుగుదలకు కారణమవుతుందని భావిస్తున్నారు. దాని కారణంగా నేల తేమ తగ్గుతుంది. పరాగసంపర్కం ప్రక్రియ దెబ్బతింటుంది. పంటలు ముందుగానే వాలిపోవడం లేదంటే ఎండిపోవడం జరుగుతుంది. అదే సమయంలో కెనడా, రష్యా, చైనా వంటి చల్లని దేశాలలో కొంత ఉపశమనం లభించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఇప్పటికే చర్యలు తీసుకోకపోతే..

2025 నాటికే ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా పంట ఉత్పత్తి 8 శాతం వరకు తగ్గిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇది కార్బన్ ఎమిషన్లు తగ్గినా.. పెరిగినా ఇదే జరుగుతుందని చెబుతున్నారు. ఎందుకంటే కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికర వాయువులు వందల ఏళ్ల పాటు వాతావరణంలో ఉండడమే కారణం. వాతావరణ అనుకూల వ్యవసాయ సాంకేతికత, నిధులు సమకూర్చడం, ప్రభుత్వ సహాయంతో రైతులకు మద్దతు ఇచ్చినట్లయితే ఈ నష్టాన్ని కొంత మేరకైనా తగ్గించవచ్చని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఇది సాధ్యపడాలంటే ప్రపంచవ్యాప్తంగా స్థాయిలో పాలసీ తీసుకురావడంతో పాటు తక్షణ చర్యలు, కఠిన నిర్ణయాలు అవసరమని నిపుణులు స్పష్టం చేశారు.

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం : ప్రధాని మోదీ

బ్రెజిల్(ఆకాంక్ష న్యూస్) : ఐజమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..

బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్



22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు

# అంతర్జాతీయ ప్రమాణాల దిశగా యాదగిరిగుట్ట దేవస్థానం

- హెచ్ .వై .ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి తో ఈవో భేటీ
- ఉత్తమ నాణ్యత ప్రమాణాల దిశగా ప్రసాదాల తయారీ
- గ్రీన్ అండ్ ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ స్టాండర్డ్స్ పై అధ్యయనం
- దేవస్థానం ఎలక్ట్రికల్ వైరింగ్ మేనేజ్మెంట్ పై థర్డ్ పార్టీ ఆడిట్
- ఈవో వెంకట్రావు కృషిపై భక్తుల్లో హర్షం





యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) : తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని తీర్చిదిద్దే క్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు కృషి పై భక్తుల్లో ఆనందం కనిపిస్తోంది. భక్తుల సౌకర్యాలపై దృష్టి కేంద్రీకరించడంతోపాటు, దేవస్థానంలోని అన్ని శాఖలలో లోటుపాట్లను సరిదిద్దేందుకు ప్రక్షాళన చర్యలు తీసుకుంటున్నారు. "తిరుపతి లడ్డు బి యాదగిరిగుట్ట పులిహోర " ప్రసాదం రుచిగా , శుచిగా ఉంటాయని ప్రతీతి. అందుకే ఫుడ్ సేఫ్టీ ఫర్ ప్రసాదం అనే విషయంలో స్టాండర్డ్స్ పై చర్యలకు ఉపక్రమించారు. %న్‌వీ% ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివయ్య తో ఈవో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. చర్చించారు. అదేవిధంగా దేవస్థానం నిర్వహిస్తున్న గ్రీన్ అండ్ ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ స్టాండర్డ్స్ పై కూడా ఆయన దృష్టి కేంద్రీకరించారు. ఈ విషయాలలో నాణ్యత ప్రమాణాలు ,అర్హతలు వంటి అంశాలను పరిష్కరింపజేయనున్నారు. అలాగే దేవస్థానం ఎలక్ట్రికల్ ఆడిట్ కూడా నిర్వహించనున్నారు. ఈ విషయంలో దేవస్థానం ఎలక్ట్రికల్ వైరింగ్ మేనేజ్మెంట్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించదలిచారు. %న్‌వీ% సంస్థ థర్డ్ పార్టీగా వ్యవహరిస్తోంది. వీటికి సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా అందాల్సి ఉంది.

# దేవుడిని నిలదీస్తూ లేఖ రాసి యువకుడు ఆత్మహత్య...

రాజన్న సిరిసిల్ల(ఆకాంక్ష న్యూస్) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. డాక్టర్ కావాలన్న కల నెరవేరక మనస్తాపానికి గురైన యువకుడు రోహిత్ చివరకు జీవితం నుండి విరమించుకున్నాడు. శివయ్య నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? అంటూ దేవుడినే ప్రశ్నిస్తూ అతడు రాసిన ఆత్మహత్య లేఖ తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.వివరాల్లోకి వెళితే.. వేములవాడకు చెందిన దీటి రోహిత్ (25) అనే యువకుడు ఎమ్మెస్సీ పూర్తిచేసి ప్రస్తుతం బీఈడీ చదువుతున్నాడు. చిన్ననాటి నుంచి వైద్యవృత్తి వైపు ఆకర్షితుడైన రోహిత్, అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ డాక్టర్ కావడంలో విఫలమయ్యాడు. ఈ విషయంలో తనకంటూ ఓ నిరాశ తనను వెంటాడుతోందని తరచూ పేర్కొంటూ ఉండేవాడు. చదువు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు దక్కకపోవడం, కలలన్నీ కళ్లముందే ఛిన్నాభిన్నం కావడం అతడిలో మానసిక వేదనను పెంచినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో రోహిత్ తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి మంచంపై దేవుడికి రాసిన ఓ లేఖ దొరికింది. "నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? నీ కొడుకు అయితే ఇలానే రాస్తావా? మేము నీ కొడుకులం కాదా?" అంటూ దేవుడిని నిలదీస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. "ఒక మంచి ఆత్మహత్య లేఖ రాయాలన్న కోరిక నెరవేరింది.. చావడం కంటే బ్రతకడంలోనే బాధ ఎక్కువ" అంటూ తన బాధను అక్షరాల్లో కూర్చాడు.ఈ ఘటనతో వేములవాడ ప్రాంతంలో తీవ్ర విషాదం అలుముకుంది. రోహిత్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చదువులో ప్రతిభ గల అతడు ఇలా ఆత్మహత్య చేసుకోవడం అందరికీ భావోద్వేగాన్ని కలిగిస్తోంది. యువతలో పెరుగుతున్న నిరాశ, పోటీ ఒత్తిళ్లు, కలలు తలకిందులవుతున్న తీరు భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సీయిఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసిన మొబైల్ ఫోన్ ను బాధితులకు అప్పగించిన ఎస్సై దీకొండ రమేశ్..



ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) : పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను,సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఇఐ నెంబర్లను సీఇఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సీఇఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని అతని నుండి మొబైల్ ను పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ రికవరీ చేశారు. సెల్ ఫోన్ ను సోమవారం రోజు ఎస్సై పోలీసు స్టేషన్ నందు బాధితునికి అప్పగించడం జరిగింది.అట్టి మొబైల్ విలువ సుమారు రూ.18,000/- రూ ఉంటుంది అని భాధితుడు తెలిపారు.ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేశ్ మాట్లాడుతూ... ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సియిర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ ను %షషష.ఎవఱతీ.స్త్రశీఙ.ఱఅ% వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని,కావున ప్రజలు ఈ సీఇఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న ట్రంప్

## బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు..




**వాషింగ్టన్(ఆకాంక్ష న్యూస్) :** టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ సదస్సు వేళ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలనంగా మారింది. బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ఇంటి నిర్మాణానికి ఇటుకలు, కంకరలు తరలించేందుకు క్రషర్ యజమానులను బెదిరించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి

## అసమ్మతి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గా గుజ్జుల రామకృష్ణారెడ్డి...

### పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ లో అంతర్గత పోరు

**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ లో అంతర్గత పోరు తీవ్రమైంది. పార్టీ నియమాలకు విరుద్ధంగా తప్పుడు ఆరోపణలతో మీడియా సమావేశాలు నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గం నాయకుల ప్రకటనలను దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గీయులు తీవ్రంగా ఖండించారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి తమ వ్యక్తిగత రాజకీయాల కోసం పార్టీని తాకట్టు పెట్టారని,తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని వారు ఆరోపించారు. స్థానిక జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు, దుగ్యాల వర్గీయులు మాట్లాడుతూ గుజ్జుల రామకృష్ణారెడ్డిని వర్గపోరుకు, అసమ్మతి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గా అభివర్ణించారు. గత 30 ఏళ్లుగా ఆయన పార్టీని తన వ్యక్తిగత సంస్థగా నడుపుతూ అసమ్మతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, పార్టీపై,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పైన తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా,కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం బాధాకరమని,ఖండనీయమని అన్నారు. ఒకప్పుడు కేంద్ర మంత్రి సీహెచ్. విద్యాసాగర్ రావును,ఆ తర్వాత బండి సంజయ్‌ను లక్ష్యంగా చేసుకుని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని,ఇప్పుడు అదే కుట్రతో పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారీ డిపాజిట్ కోల్పోయిన గుజ్జుల రామకృష్ణారెడ్డి,తన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కుమ్మక్కై పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమయ్యారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు అద్దె ఇంట్లో ఉన్న ఆయన,ఎమ్మెల్యే అయ్యాక పెద్ద పెద్ద భవనాలు, భారీగా ఆస్తులు ఎలా కూడబెట్టారని ప్రశ్నించారు. ఆయన చేసిన వ్యాపారాలు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయుల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లు, పెద్దపల్లి వ్యాపారులను వేధించడం వంటి చర్యల వల్ల పార్టీ పరువు దెబ్బతిన్నదనే విషయం పెద్దపల్లి ప్రజలందరికీ,కార్యకర్తలకు తెలిసిందేనని అన్నారు. గుజ్జుల వర్గం నాయకులుగా చెప్పుకుంటూ నిన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడిన నేతలు,ఆయన పేరు చెప్పి పెద్దపల్లి పట్టణంలో చేస్తున్న



బ్లాక్‌మెయిల్‌లు,అక్రమ వసూళ్ల దందాను త్వరలో ఆధారాలతో సహా బయట పెడతామని హెచ్చరించారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడే గుజ్జుల రామకృష్ణారెడ్డి,ఆయన అనుచరులు పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేస్తున్న తమను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పార్టీని కూడా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నోసార్లు బ్లాక్‌మెయిల్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కరీంనగర్‌లో ఆయన కట్టుకున్న ఇంటి నిర్మాణానికి ఇటుకలు, కంకరలు తరలించేందుకు క్రషర్ యజమానులను బెదిరించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి,పార్టీ కోసం 30 ఏళ్లుగా పూర్తి సమయ కార్యకర్తగా,నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని త్యాగం చేసిన దుగ్యాల ప్రదీప్ కుమార్‌ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంటుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీజేపీని ప్రైవేట్ పార్టీ లాగా పెద్దపల్లిలో నడుపుతున్న గుజ్జుల కబంధ హస్తాల నుండి విడిపించి కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీని నడుపుతున్నాడని, తమ ఆదాయ మార్గాలు మూసుకుపోతున్నాయనే అక్కసుతోనే గుజ్జుల అనుచరులు దుగ్యాల ప్రదీప్ పై అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణకు తూట్లు పొడిచేలా వర్గపోరుతో పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమవుతున్న గుజ్జుల మరియు ఆయన అనుచరుల కార్యకలాపాలను రాష్ట్ర నాయకత్వం వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు కంట కన్నీరు

- సాగునీరు అందించక రైతులను అరిగొస పెడుతున్న రెవంత్ సర్కార్...
- కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలి...
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేకు పూర్తి మద్దతు...
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్....



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా రామగుండం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం గోదావరిఖనిలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, "రెవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగొస పెడుతూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతోంది" అని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి సాగునీరు ఎత్తిపోసి పంటపోలాలకు అందించాల్సిన అవసరం ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కాలుష్యంతో, ఖర్చులతో కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ, రైతులకు నెరవేరిన ప్రయోజనాలను కొట్టిపారేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వ్యవసాయ రంగానికి జీవనాడిగా నిలిచింది. ఈ రోజు రెండు ఫిలర్లు కుంగాయన్న పేరు చెప్పి ఏడాది నుంచి పంపింగ్‌నే ఆపేశారు. మరమ్మతులు చేయకుండా చేతులు దులుపుకుంటున్నారు. ఇది రైతుల పట్ల అమానుష వైఖరికి నిదర్శనం" అని చెప్పారు.

### "నీళ్ల కోసం మరో ఉద్యమం తప్పదు"

"పంటపోలాలకు నీళ్లు అందించకుండా రైతులను కష్టాల్లో నెట్టడం ఓ పథకం ప్రకారంగా జరుగుతోంది. తక్షణం కన్నెపల్లి పంప్ హౌజ్ పంపింగ్ పునరుద్ధరించి, నీటిని సుందిళ్ల అన్నారం బ్యారేజీలో నిల్వచేయాలి. లేదంటే రైతుల హక్కుల కోసం మరో ఉద్యమం చేస్తాం" అని చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసిన వ్యాఖ్యలు రైతుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ, సాగునీటి అవసరం తక్షణమే తీర్చకపోతే ఉద్యమ పథంలోకి వెళ్తామని స్పష్టంగా హెచ్చరించినట్లుగా నిలిచాయి.

### సింగరేణి ప్రైవేటీకరణపై తీవ్ర విమర్శలు

కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్నుతోందని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడే ఈ ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని అన్నారు. "జూలై 9న కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తోంది. కార్మికుల హక్కుల కోసం మా పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురలీధర్ రావు, బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, బుర్ర వెంకటేష్, కొడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, చింటూ యాసర్ల తిమోతి, రామరాజు కిరన్, నిమ్మరాజుల రాజు, బచ్చాల రాములు, కర్రీ ఓదేలు, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం పొందిన కవిత...






**ఓదెల, పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండేటి ఐలయ్య కుటుంబానికి చెందిన గుండేటి వెంకటేష్ సతీమణి ఆర్.కవిత కాకతీయ యూనివర్సిటీ ప్రధాన ప్రాంగణంలో పీజీ మనోవిజ్ఞాన శాస్త్రం - సైకాలజీ చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ పొంది,నేడు రాష్ట్ర గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం,ప్రశంస పత్రాన్ని పొందారు. జిల్లాలో సైకాలజీ విభాగంలో బంగారు పతకం పొందిన మొదటి మహిళ కావడం,గ్రామీణ ప్రాంతంకి చెందిన కవిత తల్లిదండ్రుల,అన్నయ్య ప్రోత్సాహకం తన విద్యాభ్యాసంలో అనిర్వచనీ యమైనదని,నేటికీ తన రంగంలో తాను రాణించడానికి భర్త గుండేటి వెంకటేష్, అన్నయ్య కర్ణాకర్ ప్రోత్సాహం అత్యంత కీలకమని ఈ సందర్భంగా కవిత పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**రామగుండం (ఆకాంక్ష న్యూస్) :** ౦పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో %వీ=ూా% గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, %వీ=ూా% వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మండల పరిధిలో గ్రామ గ్రామాన %వీ=ూా% జెండాలు ఎగురవేసేందుకు మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన పిలుపు మేరకు, తక్కల్లపల్లిలో జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వీట్లు పంచుతూ జన్మదినాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా %వీ=ూా% అధికార ప్రతినిధి, పాలకుర్తి మండల ఇన్‌ఛార్జ్ కొండల రాజేందర్ మాదిగ పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన అతిధికి డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ వేడుకలో పార్టీలకతీతంగా పలు రాజకీయ పార్టీల నాయకులు, %వీ=ూా% నాయకులు, యువత, గ్రామ ప్రముఖులు, విద్యావంతులు పాల్గొనడం విశేషం. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు, నాయకులకు, యువ %వీ=ూా% కార్యకర్తలకు నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరికి జైలు శిక్ష



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిన వారి పై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారిలో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష పడింది. రామగుండం ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు దారితప్పిన ఓవరుస్పీడ్, మద్యం సేవించి వాహనం నడుపుతున్న 10 మందిని గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరిచారు.వీరిలో తొలిసారి దొరికిన వారందరికి కలిపి రూ.16,000 జరిమానా విధించారు. అయితే ఇద్దరు వ్యక్తులు మళ్లీ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రెండవసారి పట్టుబడటంతో మేజిస్ట్రేట్ వారికి ముడు రోజుల జైలు శిక్ష విధించారు. తదుపరి చర్యల కోసం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ ఘటనపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు స్పందిస్తూ, "పౌరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి చర్యలను ఎంతమాత్రం సహించేది లేదని అన్నారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా గుర్తించి బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్నారు. డ్రైవింగ్‌కు ముందు మద్యం సేవించడం తీవ్రమైన నేరమని, ఇలాంటివారిపై చర్యలు మరింత కఠినంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రమాదకరంగా మారుతున్న రహదారి ప్రమాదాలను నివారించాలంటే ప్రజలు సహకరించాలని, నిబంధనలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మేదరి మహిళా విభాగం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సుల్వ పద్మ...



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మేదరి (మహేంద్ర) సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సుల్వ పద్మ పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆమెను అధికారికంగా నియమించినట్టు సంఘం ప్రకటించింది.ఈ సందర్భంగా సుల్వ పద్మ మాట్లాడుతూ, "నన్ను ఈ పదవికి ఎంపిక చేసిన మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రీగల శ్రీనివాస్, కార్యదర్శి కోన రాజశేఖర్, కోశాధికారి పాతకోటి ఉమ, ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ధీకొండ సరితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.తన పదవిని మేదరుల హక్కుల పరిరక్షణ కోసం, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి వినియోగించుకుంటానని, మహేంద్ర జాతి అభివృద్ధికి నిబద్ధంగా పనిచేస్తానని సుల్వ పద్మ స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనుల వేగవంతీకరణపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు...



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ), తెలంగాణ గిరిజన సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టి.జి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి) ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల ద్వారా చేపట్టిన రోడ్లు, బ్రిడ్జులు, ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని సూచించారు. ప్రజలకు గడువు లోపు ఈ సదుపాయాలు అందుబాటులోకి రానివ్వాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో ఏ చిన్న నిర్లక్ష్యానికీ తావు లేదని అధికారులకు ఆయన హెచ్చరికలు ఇచ్చారు. ప్రత్యేకంగా, టి.జి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన 102 అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ పనులను అత్యంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఈ భావ్ సింగ్, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని కూడా కలెక్టర్ సూచించారు. జిల్లాలో అభివృద్ధి పనులు ప్రజల ఆశలకు అనుగుణంగా, వేగంగా పూర్తవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామగుండంలో అభివృద్ధి పేరుతో కూల్చివేతల తుపాను

## చిరు వ్యాపారుల కన్నీటి గాథలు... నిరాశ్రయులైన వాణిజ్య జీవితాలు....

**జేమ్స్ రెడ్డి ఆకాంక్ష చీఫ్ ఎడిటర్.** అభివృద్ధి పేరుతో రామగుండంలో చేపడుతున్న కూల్చివేతల చర్యలు ఇప్పుడు పెద్ద వాదనకు దారితీస్తున్నాయి. మున్సిపాలిటీ, ప్రభుత్వ యంత్రాంగం విస్తృతంగా చేపట్టిన ఈ చర్యలతో శాశ్వత నివాసాలు కాకపోయినా, ఎంతోకాలంగా వ్యాపారం నడుపుకుంటున్న వ్యాపారులు రోడ్డుపాలవుతున్నారు. రోడ్ల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి అంటూ చేపడుతున్న ఈ చర్యల వెనుక, పేదలు మాత్రం తడిసి ముద్దవుతున్నారు. గడచిన వారం రోజులుగా పట్టణంలోని ప్రధాన ప్రాంతాలలో %-% బస్తీలు, మార్కెట్ ఏరియా, వీధి మార్గాలు %-% దాదాపు వందలకొద్ది చిన్నచిన్న షాపులు, పుష్కర పంటలాగా తొలగించబడ్డాయి.

### "ఇది అభివృద్ధా? లేక పేదలపై దాడా?"

ఒక పక్క మాకు ఉపాధి హామీ లేదు... మరోపక్క కడుపు నింపే చిన్న దుకాణాల్ని కూల్చేస్తున్నారు. మాకు దారి ఏంటి?" అంటూ పలువురు చిరు వ్యాపారులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. బస్తీకి చెందిన కూరగాయల బండి నడిపే చిన్న వ్యాపారి నుండి దుకాణ సముదాయాల వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో ఏం చేయాలో అయోమయ పరిస్థితిలో నెలకొంటున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వంపై నిరసనలు.. కానీ మారని యంత్రాంగ దృక్పథం....

కొంతమంది వ్యాపారులు ముందస్తుగా నోటీసులు ఇవ్వలేదంటూ మండిపడుతుంటే, అధికారులు మాత్రం అభివృద్ధి పనులు విరామం లేకుండా కొనసాగించాల్సిందేనంటున్నారు. మున్సిపల్ అధికారుల వాదనలో, "ఇవి అక్రమ నిర్మాణాలే... నగర సౌందర్యీకరణకు అవరోధం అవుతున్నాయి" అని అంటున్నారు. కానీ చిరు వ్యాపారులు మాత్రం అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా, ఆదాయం లేకుండా బతుకు బండి ఆపేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. "నోటీసులు ఇచ్చారన్నా... నాలుగు రోజుల్లో ఇల్లు, షాపులు ఖాళీ చేయమంటే ఎలా సాధ్యం?" అని అడుగుతున్నారు. ఆర్థిక భారం, కుటుంబ ఆస్తివ్యయంతో భారమైన చిరు జీవితం చిరు వ్యాపారులందరూ చిన్నశాఖలపై ఆధారపడి జీవిస్తున్నవారే. రోజుకి వచ్చే రెండు వందల రూపాయలే కుటుంబ పోషణకు బాసటగా ఉంది. అలాంటి వారిని ఒక్కసారిగా వ్యాపారం లేకుండా చేయడం వల్ల నెలలు నెలలుగా వారికున్న అప్పులు ఎగబాకుతున్నాయి. పిల్లల చదువు, బడుల ఫీజులు, ఇంటి అద్దెలు అన్నీ ప్రశ్నార్థకంగా మారాయి.

### ప్రత్యామ్నాయ ప్లాన్ లేకుండానే అమలు..?

స్థానిక సంఘాలు, హక్కుల సంఘాలు మాత్రం ఇది నిర్బంధ అభివృద్ధి అంటున్నాయి. "ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలి. కానీ అది సామాన్యులపై ప్రభావం లేకుండా ఉండాలి. ముందు ప్రత్యామ్నాయ స్థలాలు, రీహ్యాబిలిటేషన్ ప్లాన్లు చూపించకుండా ఇలా చెయ్యడం రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొంటున్నారు.

### వివాదాస్పద అభివృద్ధి పై తిరుగుబాటు స్వరం....

ప్రజలు అభివృద్ధిని కోరుకుంటారు. కానీ అది జనాలతో, వారికి నష్టం కలగకుండా, పాలకులు సహకారంతో ముందుకు సాగాలి. రామగుండం సంఘటన చూస్తే ఇది అభివృద్ధి కన్నా నిర్లక్ష్యం మరియు పరిపాలన వైఫల్యానికి నిదర్శనంగా మారుతుంది. అభివృద్ధి పేరుతో అనేక చిరు వ్యాపారులను జీవితంలో వెనక్కి నెట్టి, వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపకపోవడం ప్రభుత్వ విధానాల పట్ల అనేక సందేహాలను తెస్తోంది. ఈ కూల్చివేతల వెనుక ఉన్న అసలు యజమానులు ఎవరు? దీని లబ్ధిదారులు ఎవరు? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రజల మనసుల్లో తారాస్థాయికి చేరాయి. ఈ చర్యల పట్ల స్పందించాల్సిన సమయం వచ్చిందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. పేదల భవిష్యత్తును చిదిమేస్తూ అభివృద్ధి చెయ్యడం నిజంగా అభివృద్ధేనా? లేక ఏదైనా బిజినెస్ ప్రాజెక్టుల కోసం ప్రజల జీవితాలతో ఆటలాడటం జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై రానున్న రోజుల్లోనైనా నియోజకవర్గ ప్రజలకు స్పష్టత వస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే మరి..



# వనమే మనం, మనమే వనం

## ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది • ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి(ఆకాంక్ష న్యూస్)** వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటాలని కోరారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో





మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించామని, అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని రేవంత్ రెడ్డి వివరించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత తానే తీసుకుంటానాని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని కొండా సురేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఉన్నతాధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జి.ఓ నెం.282 రద్దుకు కార్మిక సంఘాల డిమాండ్



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.ఓ నెం.282 ను వెంటనే రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ నాయకులు సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌ను సందర్శించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జూలై 5న ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ నెం.282 ద్వారా రాష్ట్రంలోని దుకాణాలు, స్థాపనల చట్టం-1988లోని సెక్షన్ 16,17కి సవరణలు చేస్తూ, రోజువారీ పని గంటలను 8 నుంచి 10కి పెంచడం కార్మికుల హక్కులను అటకెక్కించే చర్యగా అభివర్ణించారు.

### పెట్టుబడిదారులకే లాభం - కార్మికులకు నష్టం...

ఈ జి.ఓ పూర్తిగా కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని కార్మిక సంఘాల నేతలు మండిపడ్డారు. దీని వల్ల కార్మికులపై శ్రమదోపిడీ పెరుగుతుందని, వేతనాలను పెంచకుండా పని గంటలు పెంచడం అన్యాయమన్నారు. జి.ఓ ప్రకారం వారంలో 48 గంటలు మించకూడదని పేర్కొన్నప్పటికీ, రోజుకి 10 గంటలు పని చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని తెలిపారు. మూడు నెలల్లో ఓవర్ టైం 144 గంటల పరిమితి కూడా అన్యాయంగా ఉందన్నారు.

### కేంద్ర కార్మిక సంస్కరణల దిశగా కాంగ్రెస్ అడుగు...

కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలని ప్రణాళికలు వేస్తున్న నేపథ్యంలో, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దిశగా అడుగులు వేస్తుండటం విచారకరమన్నారు. కేంద్ర లేబర్ కోడ్స్‌లో ప్రతిపాదించిన 10 గంటల పని విధానాన్ని జి.ఓ రూపంలో రాష్ట్రం అమలు చేయడాన్ని ఖండించారు.

### జూలై 9 సమ్మెకు మద్దతు - పోరాటం ముదుర్చే హెచ్చరిక...

కార్మిక సంఘాల జేఏసీ నేతలు జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సమ్మెకు మద్దతుగా ఇప్పటికే ఏర్పాట్లు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో పని గంటలు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ 282 అనవసర ఉద్రిక్తతను కలిగించే చర్యగా అభివర్ణించారు. జి.ఓను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. లేకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### కార్మిక సంఘాల నేతల సందేశం స్పష్టం...

"8 గంటల పని దినం అనేది ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితం. దాన్ని తుంచేయడాన్ని కార్మిక సమాజం ఎలా అంగీకరిస్తుంది? జి.ఓ. 282ను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తాం," అని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో %×చీఖజ% జిల్లా అధ్యక్షులు భూమాల చందర్, %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్, %జ×ఖ% జిల్లా సహాయ కార్యదర్శి సి. రవీందర్, అలాగే %×ఖీఖ% నాయకులు రాజేశం, ప్రసాద్, చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరంలో చెత్త రీసైకిలింగ్‌పై పటిష్ట చర్యలు...




**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్)** పర్యావరణంపై ప్రభావం లేకుండా మున్సిపల్ పరిధిలో చెత్త రీసైకిలింగ్ ను క్రమబద్ధీకరించి పటిష్టంగా అమలు చేయాలని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గౌతమినగర్‌లోని డ్రై రిసోర్స్ సెంటర్, కంపోస్ట్ యార్డును సందర్శించిన డిప్యూటీ కమిషనర్, చెత్తను ఇంటి వద్ద నుంచే తడి, పొడి చెత్తగా వేరు చేయడం వల్ల రీసైకిలింగ్ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందన్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు హనుమాన్ నగర్ ప్రాంతంలోని వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా గోదావరి చౌరస్తా వద్ద కుక్క కాటు నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సూచనలు అందించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని మేడిపల్లి రైతు వేదిక వద్ద వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం అన్నపూర్ణ కాలనీలో గోడలపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. చివరిగా డంపింగ్ యార్డ్ పనులను తనిఖీ చేసి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఇంజనీర్ తేజస్విని, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కిరణ్, కుమారస్వామి, హెల్త్ అసిస్టెంట్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సీ ఓ శ్వేత, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవీలతోనే మహిళ హత్య

## నిందితుడు లిఖిత్ కుమార్ రెడ్డి అరెస్ట్



**పులివెందుల జులై 7 (ఆకాంక్ష ):** పులివెందుల పట్టణంలో హసీనా అను మహిళ ఆర్థిక లావాదేవీలతోనే హత్యకు గురైనట్లు డి.ఎస్.పి మురళి నాయక్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గత నెల 30వ తేదీన పట్టణ పరిధిలోని గుంత బజారులో హసీనా అను మహిళ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్య సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు లిఖిత్ కుమార్ రెడ్డి అను వ్యక్తి నిందితుడిగా పోలీసులు విచారణలో నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి డిఎస్పి మాట్లాడుతూ పులివెందులకు చెందిన హసీనా కొన్నాళ్లపాటు కువైట్ లో ఉండి తిరిగి పులివెందులలో నివాసం ఉంటుందన్నారు. ఆమె సంపాదించిన డబ్బుతోవడ్డీ వ్యాపారం చేస్తూ ఉంటుందన్నారు. ఈ క్రమములో పులివెందులకు చెందిన కరుణ కుమారి అను మహిళ రూ. 2 లక్షలు హసీనా వద్ద అప్పు తీసుకుందన్నారు. కొంతకాలం తర్వాత తన అప్పు తీర్చాలంటూ కరుణ కుమారిని అడగడం హసీనా ప్రారంభించిందన్నారు. పదేపదే అప్పు అడుగుతున్న విషయాన్ని సదరు కరుణ కుమారి కుమారుడు లిఖిత్ కుమార్ రెడ్డికి వివరించిందన్నారు. తన తల్లిని అప్పు తీర్చాలంటూ ఒత్తిడి తెస్తావా అని లిఖిత్ కుమార్ రెడ్డి భావించాడన్నారు. ఈ నేపథ్యంలో బెంగుళూరులో ఉన్న లిఖిత్ కుమార్ పులివెందులకు వచ్చాడన్నారు. ఈ అక్కకు మనసులో ఉంచుకున్న లిఖిత్ కుమార్ ఎలాగైనా హసీనాను అడ్డు తొలగించుకోవాలని నిశ్చయించుకున్నాడు. గత నెల 30వ తేదీన తన కుమారుడు నీ అప్పు చెల్లిస్తాడంటూ హసీనాకు కరుణకుమారి ఫోన్ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో లిఖిత్ కుమార్ రెడ్డి ఇంట్లోకి చొరబడి హసీనా గొంతుపై రెండు మూడు సార్లు కత్తితో పొడిచారన్నారు. దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిందన్న విషయం తెలుసుకున్న లిఖిత్ కుమార్ అక్కడి నుంచి పారిపోయాడన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని డిఎస్పి తెలిపారు. ఆ వీధిలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించామన్నారు. ఆ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తానే హత్య చేశానని అంగీకరించిన మీదట లిఖిత్ కుమార్ ను అరెస్టు చేశామని తెలిపారు.





# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి:మంత్రి గొట్టిపాటి

**గన్నవరం, ఆకాంక్ష** ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు.గన్నవరం నియోజకవర్గంలోని 33 మంది రోగులకు రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్.ఓ.సిలు, చెక్కులను సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి రోగుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో గన్నవరం నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వెంకట్రావు లాంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్ లో అందించిన యార్లగడ్డను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కరించాలంటూ తరచూ తనకు ఫోన్ చేసి వెంటపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, మొవ్వా వెంకటేశ్వరరావు, మున్న రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, గంప శ్రీనివాస్ యాదవ్, రామవరప్పాడు ఉప సర్పంచ్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు అందరికీ సమానంగా అందుతున్నాయి

### ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**పెడన, ఆకాంక్ష** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.సోమవారం సాయంత్రం 22వ వార్డులోని ఇంటింటా ప్రచారం'లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తు ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ఏడాది పాలన పై ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,చందన నారాయణరావు,బొడ్డు దీక్షానందుడు,కమ్మగంటి వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్ పరసా జితేంద్ర పరసా సూర్యనారాయణ, బుద్దే మల్లేశ్వరావు, పులి రవి, బూసం నాగరాజు, యర్రా రవి, మల్లా రమేష్, మెడక కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం:మంత్రి గొట్టిపాటి

**గన్నవరం, ఆకాంక్ష** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ



వస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఈ విషయంలో ఏవిధమైన అపోహలకు తావు లేదని తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతున్నారని ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని ప్రభుత్వ నిర్ణయం మేరకు అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి విజయవాడ మున్సిపాలిటీలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కకృషితో రాబోయే రెండేళ్ల కాలంలో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అన్నవరం నియోజకవర్గం లో విద్యుత్ ఉప కేంద్రాల మంజూరు చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మీరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గడ్డల చిన్న రామారావు, గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చాగంటి కృష్ణ, కోనేరు సందీప్, కోనేరు పెద్దబాబు, మాజీ సర్పంచ్ వారికూటి కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు పొదిలి లలిత, గోగం బాల కోటయ్య, వెల్మానికి శరత్, కోనేరు వెంకట నారాయణ, గుడవల్లి నరసయ్యా, బొప్పన హరి కృష్ణ, అద్దె పల్లి సాంబు, కొల్ల ఆనంద్,బండి నాని, మధు తేజ తదితరులు పాల్గొన్నారు.

# లక్షరూపాయలు మొక్కుబడిగా జలధీశ్వరాలయంకు సమర్పించిన NRI కుటుంబం



**ఘంటసాల, ఆకాంక్ష** శ్రీ బాల పార్వతీ సమేత శ్రీ జలధీశ్వర స్వామి దేవాలయన్ని 8 ఏళ్ల క్రితం దర్శించిన సమయములో మొక్కుకున్న మొక్కుబడికి గాను సోమవారం అమెరికా లో , నార్త్ కెరొలినా లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే, సంగుబట్ల వెంకట బాల శశిధర్ , మాధురి దంపతులు వారి కుమార్తెలు రాగ సుగుణశ్రీ , ధన్వి మరియు కుమారుడు గుహన్ మహాదేవ్ తో కలిసి వచ్చి దేవాలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు , కృష్ణా జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ కు అందించారు.ఇవి ఈ దేవాలయ అభివృద్ధిలో ఉపయోగించమని కోరినారు. తొలుత ఆలయ అర్చకులు దాలిపర్తి చలపతిరావు విశేష పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.


# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, ఆకాంక్ష** ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి డిఇఓ, ఎంఈఓ, ఏపీవో, సీఆర్పీ లతో జిల్లాలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమమును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నదని, దీని కోసం అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు .విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచి, విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాలల అభివృద్ధికి ఉమ్మడిగా కృషి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలని, అదేవిధంగా పాఠశాల తరుపున కూడా వారికి ఆహ్వాన సందేశాలు పంపించాలని సూచించారు. కార్యక్రమం రోజున ప్రతి విద్యార్థి కొత్త స్కూల్ యూనిఫాం ధరించాలని, సర్వేపల్లి రాధా కృష్ణన్ స్కూల్ కిట్లు ఉండాలని ఆయన ఆదేశించారు. ఉదయం 9 గంటలకు నుంచి కార్యక్రమాలు ప్రారంభం కావాలని, ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతిని తెలిపి, తల్లిదండ్రులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులను సమావేశంలో పాల్గొనేలా ఆహ్వానించాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను కూడా ఆహ్వానించి వారి చేత మాట్లాడించాలని తద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేయాలన్నారు.బడి మానేసిన వారిపై (స్కూల్ డ్రాప్ అవుట్స్) ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ, అంగనవాడి నుంచి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థుల నమోదు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.

# లోక్అదాలత్ లో 6,325 కేసులు పరిష్కారం

- 2,844 పోలీసుశాఖ కేసులు రాజీ.....
- 35 బెంచ్ లు ఏర్పాటు
- 20 ఏళ్ళుగా ఉన్న పెండింగ్
- కేసుల రాజీ పట్ల కేంద్ర ప్రభుత్వ మానవవనరుల మంత్రిత్వ శాఖ జనశిక్షణ సంస్థాన్ మాజీ డైరెక్టర్ పులి శ్రీరాములు హర్షం



**ఏలూరు,ఆకాంక్ష** ఉమ్మడి జిల్లాలో 20 సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న కేసులు లోక్అదాలత్ లో పరష్కరించటం పట్ల జనశిక్షణ సంస్థాన్ మాజీ డైరెక్టర్ పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు.ఉమ్మడి జల్లా వ్యాపితంగా జరిగిన ఈ అద్భుతమైన ప్రక్రియ విజయవంతం అవటానికి కృషిచేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నప్రసాద్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్, మరియు న్యాయవాదులకు, న్యాయశాఖసిబ్బందికి, పోలీసుశాఖ,రెవెన్యూశాఖ,కార్మికశాఖ, మున్సిపల్ శాఖ, ఇన్స్యూరెన్స్,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులకు,సిబ్బందిని పులి శ్రీరాములు అభినందించారు.లోక్అదాలత్ విజయవంతం చేయటానికి విశేష కృషిచేసిన,సామాజిక సేవద్వారా ప్రజలను పదే పదే చైతన్యవంతులను చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నప్రసాద్ కు పులి శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.

# కోలాహలంగా ధోనీ జన్మదిన వేడుకలు.

- శైలజ థియేటర్ వద్ద ధోనీ ఫ్యాన్స్ అసోసియేషన్ సందడి
- కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్

**విజయవాడ, ఆకాంక్ష** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా జరిగాయి. గాంధీనగర్ శైలజ థియేటర్ వద్ద సోమవారం నిర్వహించిన ఈ వేడుకలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలి రాజేష్ మాట్లాడుతూ క్రికెట్ చరిత్రలో తనకంటూ ప్రత్యేకతను సృష్టించుకున్న వ్యక్తి ఎంఎస్ ధోని అని అన్నారు. 28 ఏళ్ల నిరీక్షణకు తెరదింపి మన దేశానికి వరల్డ్ కప్ అందించిన విశ్వ విజేత ఎంఎస్ ధోని అని కొనియాడారు. ప్రపంచంలో ఏ క్రికెట్ టీం కెప్టెన్ సాధించని ఐసీసీ ట్రోఫీలను దేశానికి అందించిన ఏకైక క్రికెట్ ప్లేయర్ ధోని అని పేర్కొన్నారు. జట్టు క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి జట్టును విజయతీరాలకు చేర్చిన గొప్ప క్రికెటర్ ధోని, క్రికెట్ దేవుడు అయినటువంటి సచిన్ టెండూల్కర్ వరల్డ్ కప్ గెలవాలన్న కలను నిజం చేసిన గొప్ప నాయకుడు ధోని అని అన్నారు. ధోనీ




జన్మదిన వేడుకల్లో భాగంగా బెజవాడ పవన్ కళ్యాణ్ యువసేన, విజయవాడ క్రికెట్ ధోని ఫ్యాన్స్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని మండలి రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు కామళ్ల సోమనాదం, నగర సంయుక్త కార్యదర్శి సోడిశెట్టి రాధా కిరణ్, 59వ డివిజన్ అధ్యక్షుడు తాడి దుర్గారావు, 57వ డివిజన్ అధ్యక్షుడు పైలా ప్రకాష్, కోసూరి హనుమంతు, దాసరి బాలాజీ, భీమన వెంకట్, విజయ్, రాజా, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహేంద్రసింగ్ ధోని అభిమానులు పాల్గొన్నారు.

# నడుపూరులో టిడిపి ఇంటింటి ప్రచారం



**పెడన, ఆకాంక్ష** పెడన నియోజవర్గంలోని నడుపూరు గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరి పాలనలో భాగంగా గ్రామ టిడిపి నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహించి ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నె పోటీ సాయి కిరణ్ నిరసన అధ్యక్షుడు ప్రసాద్ వెంకటేశ్వరరావు( చిన్నా ) బూతు కన్వీనర్ పరసా చిన్న రాంబాబు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.